

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 7 మే 2025




# రుణం కోసం... సాంకేతిక రుణం..!

అసంబద్ధ నిబంధనలు దళితులకే ఎందుకు?



- ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు పెద్ద ప్రహసనమే
- సాంకేతిక సమస్యలతో సతమతం
- వెబ్‌సైట్‌లో ఆప్షన్లలో తేడాలు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల సంక్షేమం కోసం అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని ప్రభుత్వం, పాలకులు చెబుతున్నారు. అయితే.. ఈ తియ్యని కబుర్లన్నీ కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యాయా? అవును ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు విషయంలో ఇది అక్షర సత్యమని తెలుస్తోంది. ఇంకా ఎస్సీ రుణం కోసం దరఖాస్తు చేసుకునే మొదటి దశలోనే లబ్ధిదారులకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. సాంకేతికంగా తలెత్తుతున్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక పాపం దళితులు తలలు పట్టుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమ్యూనిటీ కులాలకు వివిధ రకాల కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాల దరఖాస్తు ప్రక్రియ ఓ ప్రహసనాన్ని తలపిస్తోంది. అధికారులు విడుదల చేసిన నిబంధనల జాబితాలో ఎస్సీ, ఎస్టీలు కేవలం 31 రకాల రుణాల కోసం మాత్రమే అప్లై చేసుకోవాలని ఉంది. అయితే బీసీలు, కాపులు, మైనారిటీ వర్గాలకు 152 రకాల వ్యాపారాలకు దరఖాస్తు

మిగతా 2లో

# జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం

- మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తాం
- భూగర్భ జలాల పెంపునకు ఉద్యమ స్థాయిలో చర్యలు
- డీఆర్‌సి సమావేశంలో ఇంచార్జ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిత్యం వహిస్తున్న చిత్తూరు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు జిల్లా అధికారులు కృషి చేస్తున్నారని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలో జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కె.మురళి మోహన్‌లు పాల్గొన్నారు. జిల్లా అధికారుల ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో చిత్తూరు జిల్లాను అగ్రగామిగా నేలపాలన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపునకు ఉద్యమ స్థాయిలో చర్యలు చేపట్టండి సూచించారు. ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టర్‌ల కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించి

మిగతా 5లో

## వైభవంగా పద్మావతి పరిణయోత్సవాలు ప్రారంభం

**భూలోక వైకుంఠాన్ని తలపించిన దశావతార - అష్టలక్ష్మి మండపం**



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలోని నారాయణగిరి ఉద్యాన వనాల్లో వివిధ సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో భూలోక వైకుంఠాన్ని తలపించే రీతిలో అలంకరించిన దశావతార – అష్టలక్ష్మి మండపంలో మంగళవారం సాయంత్రం పద్మావతి శ్రీనివాస పరిణయోత్సవాలు శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. 8వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఒక టన్ను పండ్లు, 2 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, 30 వేల కట్ ఫ్లవర్స్‌తో 150 మంది గార్డెన్ సిబ్బంది, 50 మంది ఎలక్ట్రిక్ సిబ్బంది కలిసి మండపాన్ని సర్వాంగ సుందరంగా

మిగతా 8లో

## 21 మందితో గంగమ్మ జాతర ఉత్సవ కమిటీ

**తిరుపతి, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తాతయ్య గుంట గంగమ్మ జాతర ఉత్సవ కమిటీ 21 మందితో నియమించారు. ఈ మేరకు ఉత్సవ్ కమిటీ పేర్లను మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ విడుదల చేశారు. మంగళవారం తెల్లవారుజామున తాతయ్యగుంట గంగమ్మ జాతర విశ్వరూప స్తూపానికి అభిషేకం పురోహితులు నిర్వహించారు. అనంతరం పండితులు స్థూపానికి వడిభాల కట్టారు. అలాగే రాత్రి గంగమ్మ తల్లి పుట్టినిల్లు అయిన అవిలాల నుంచి పసుపు, కుంకుమ నేల తాళాల మధ్య వైభవంగా తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి తీసుకువస్తారు. బుధవారం నుంచి 14 వరకు గంగమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలను ఉత్సవ కమిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం

మిగతా 2లో

## ఘనంగా ప్రారంభమైన గంగజాతర చాటింపు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానము నందు నిన్న గంగ జాతర నాల్గవ మంగళవారం చాటింపు సందర్భంగా కొడిస్తంభానికి ఉదయం 7 గంటలకు అభిషేకం నిర్వహించి ఒడిబాల కట్టడం జరిగినది. తరువత అమ్మవారికి ప్రత్యేక అభిషేకం ఉదయం 8 గంటలకు నిర్వహించి, అమ్మావారిని ప్రత్యేక అలంకారనలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనం రాత్రి 9 గంటల వరకు ఉంటుంది అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గంగమ్మ ఆలయంలో విశ్వరూప స్థూపానికి సంప్రదాయబద్ధంగా వడిబాల కార్యక్రమం జరిగింది. అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దంపతులు ఊరేగింపుగా వడిబాలను

మిగతా 8లో



## తిరుపతి రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణ పురోగతిపై ఎంపీ సమీక్ష

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గత ప్రభుత్వ హయాంలో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.12.23 కోట్లతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాలయిన హీరో హొండా షోరూం వద్ద ఎల్.సి-107, రైల్వే సి.ఆర్.ఎస్ వద్ద ఉన్న ఎల్.సి-109 అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి అంగీకారం తెలుపుతూ అప్పట్లోనే ఉత్తర్వులు జారీ



అయ్యాయి. విదానపరమైన అనుమతులు పూర్తి కావడంతో ఎట్టకేలకు పనులు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి సోమవారం పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చూడాలని రైల్వే ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎంపీ మాట్లాడుతూ రైల్వేలైన్‌కి ఇరు వైపులా పట్టణం విస్తరించి ఉండటంతో రైల్వే గేట్ల సమీపంలో వాహన చోదకుల ట్రాఫిక్ కష్టాలు వర్ణనాతీతమన్నారు. అండర్ బ్రిడ్జిల నిర్మాణంతో తిరుపతి ట్రాఫిక్ సమస్యలకు త్వరలో పరిష్కారం లబిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఇంజనీరింగ్ విబాగం అదికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ అంబంద ఆలయమైన నారాయణవనం పద్మావతి సమేత కల్యాణవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 11 నుండి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.



## కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కిన యువకుడు

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఓ యువకుడు కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కిన సంఘటన





చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నాగబాబు కథనం మేరకు మంగళవారం వాకాడు దళిత వాడికి చెందిన బట్టా మనెయ్య అలియాస్ చిన్నయ్య ఇంట్లో సమస్యలతో మద్యానికి బానిసై వాకాడు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. సమాచారం మేరకు స్థానిక పోలీసులు కోట అగ్నిమాపక సిబ్బంది సాయంతో అతనికి నచ్చజెప్పి కిందకు దించామని ఎస్ఐ నాగబాబు తెలిపారు. ఇంట్లో కుటుంబ కలహాల కారణంగా ఈ విధంగా సెల్ టవర్ ఎక్కడం అనేది మంచి పద్ధతి కాదన్నారు. అవసరం అయితే కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సిలింగ్ ఇప్పిస్తామన్నారు.

## కూరగాయల విత్తనాలు పంపిణీ

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం తిన్నలపూడి హోస్ట్ ఫార్మర్ వెంకటయ్య ఫీల్డ్‌లో ఎనీ టైమ్ మోడల్ 12 రకాలు విత్తనాలతో వేయడం జరిగింది. దీనిలో ప్రధానంగా 5 రకాలు పంటలు చిక్కుడు బెండ ముల్లంగి బీట్రూట్ క్యారట్ వేయడం జరిగింది. దీని ద్వారా నెలకు రూ.20వేల నుండి రూ.25 వేలు రైతుకు ఆదాయం వచ్చేలా ప్లాన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా నుండి ఏయంయంటి విజయ్ మండల ఇన్చార్జి పద్మ, శివకుమారి భాగ్య లక్ష్మి, మోడల్ మేకర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.




## రుణం కోసం సాంకేతిక రణం..!

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవచ్చని ఉంది. ఎస్సీ, ఎస్టీలు జీవన విధానంలో ఎక్కువగా ఉపయోగపడని, తెలియని జాబితాలు ఇవ్వడం గమనార్హం. ఈ రకమైన అంతరాలు, వివక్ష వల్ల దళితుల్లో తీవ్ర నిరాశ, అసంతృప్తి నెలకొంది. ఎస్సీ, ఎస్టీలకు అర్హత వయస్సు కేవలం 50 సంవత్సరాలు ఇవ్వగా, బీసీలు, కాపులకు 60 సంవత్సరాలుగా నిర్ణయించడం ఏమిటని దళిత లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఎస్సీలు పెట్టుకున్న రుణాల మొత్తంలో 5శాతం లబ్ది దారుడు మొదట్లోనే కట్టాలి. ఈ నిబంధన బీసీ. ఓసీ. మైనారిటీలకు లేదు. ఎస్సీ కార్పొరేషన్ వెబ్సైట్‌లో తలెత్తే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఆ వెబ్సైట్‌లో పొరపాటున ఏదైనా తప్పులు దొర్లితే ఎడిట్ ఆప్షన్ అసలే లేదు. ఫలితంగా అదే కుటుంబంలో మరొక్కరు అప్లై చేసుకుందామన్నా అందుకు తగిన ఆప్షన్ లేదు. సాంకేతికంగా అనుమతించడం లేదు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని చాలామంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మొదట ప్రాథమిక వివరాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక, ఒకసారి బయటకు వచ్చేసి, తిరిగి లాగిన్ అవ్వాలంటే ఇన్వాల్వ్ డ్ అని వస్తోంది. మిగతా కార్పొ రేషన్ వాళ్లకు ఈ సమస్య లేదు, ఎస్సీ కమ్యూనిటీ వర్గాలకు మాత్రమే ఈ రకమైన ఆప్షన్స్ ఇవ్వడం వివక్షకు గురి చేయడమేనని దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా కులాలకు ఫర్గెట్ పాస్వర్డ్ ద్వారా తిరిగి లాగిన్ అవ్వచ్చు. ఇలా చాలామంది ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేయలేక మిగిలిపోయి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి ఎస్సీ వర్గాలకు రుణాల దరఖాస్తులు తలెత్తుతున్న ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని దళితులు కోరుతున్నారు. వెబ్సైట్ మొత్తం పరిశీలించి మిగిలిన వర్గాల మాదిరిగానే దళితులకు కూడా నిబంధనలు సడలించి, వెబ్సైట్ ఆప్షన్లు సులభతరం చేయాలని దళిత లబ్ధిదారులు కోరుతున్నారు.

# 21 మందితో గంగమ్మ జాతర ఉత్సవ కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

కలగకుండా నగరపాలక సంస్థ పోలీసులు సమన్వయంతో విజయవంతం చేసేందుకు నిమగ్నమయ్యారు.

**21 మందితో కూడిన ఉత్సవ కమిటీ సభ్యులు**

బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎం.శ్రీనివాసులు, ఆముదాల తులసీరామ్, నైనార్ మహేష్ యాదవ్, జలపోతు చంద్రశేఖర్ రెడ్డి, సి.శాంత కుమారి, అశోక్, ఈ.దేవరాజులు, నంద గోపాల్ నాయుడు, విజయ లక్ష్మి, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తమ్మినేని వెంకటేశ్వర్లు, హరి శంకర్, బుజ్జి, సుధాకర్, ఆవుల పాటి బుజ్జిబాబు, పి.ఆనంద్ బాబు యాదవ్, తమ్మిశెట్టి చంద్రశేఖర్, ఎన్‌వి.నరసింహ యాదవ్, ప్రభాకర్, వేదవతిరాయల్‌లను జిల్లా కలెక్టర్ గంగమ్మ జాతర నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమించారు.















## గంగమ్మను దర్శించుకున్న కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తాతయ్యగుంట గంగమ్మను మంగళవారం సాయంత్రం కుటుంబ సమేతంగా దర్శించుకున్న నగర పాలకసంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అమ్మ వారిని దర్శించుకున్న కమిషనర్‌కి ఆలయ ఈఓ జయకుమార్ ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# పరిమళ జలాలతో అమ్మవారికి ఎమ్మెల్యే అభిషేకం

**తిరుపతి, మేజర్ న్యూస్ ప్రతినిధి:** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర చాటింపు సందర్భంగా మంగళవారం ఉదయం 7 గంటలకు సతీసమేతంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పనబాక లక్ష్మి, మబ్బు దేవ నారాయణ రెడ్డి, రాజా రెడ్డి, ఆర్‌సి.మునికృష్ణ, బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి, నైనార్ మహేష్ యాదవ్, ఆనంద్ బాబు యాదవ్ లు ఆలయ పూజారులతో కలిసి గంగమ్మ తల్లి ఆలయం లోని విశ్వరూప స్థూపానికి పరిమళ పవిత్ర జలాలతో అభోషేకం చేసి, అమ్మవారికి వడిబాల కట్టి, అమ్మ వారికి అభిషేకం చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి చల్లని దీవెనలు, అశీసులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, తిరుపతి జిల్లా ప్రజలందరూ కూడా వారి, వారి కుటుంబ సభ్యులతో వేషధారణలతో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రోత్సాహం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు రావడం ఎంతో అభినందనీయమని తిరుపతి జిల్లా టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన నలుగురు రమ్యశ్రీ-572, గూడూరు భవ్యశ్రీ-570, ఆదోని చంద్రహాసిని-566 మార్కులు విద్యార్థులను బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోణక మల్లికార్జున్ రెడ్డి దాతృత్వంతో నగదు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు, బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్, సభ్యులు మల్లి, సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మౌలా, ఉపాధ్యాయునిలు విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. మంగళవారం గూడూరులోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఏపీమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు)అనుబంధం ఆధ్వర్యంలో కమిషనర్‌ను కలసిన నాయకులు కార్మికుల సమస్యల పరిష్కారంలో మొసలి కన్నీరు కాదని కార్యరూపం దాల్చాలని డిమాండ్ చేశారు. 12 వ పి.ఆర్.సి కమిటీని వెంటనే నియమించాలి, మున్సిపల్ కార్మికులకు జీఓ ఆర్టి నెం.1615 అమలు చేయాలన్నారు. జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికై మే 21, 22 తేదీలలో సమ్మె నిర్వహించుటకై మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లుకు ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బి రమేష్, కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, ఎన్.వెంకటరమణ, బి మురళి, అంకయ్య, ప్రసాద్,మున్సిపల్ సంఘం గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, సీఐటీయూ పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య పాల్గొన్నారు.



## నేడు పెద్దపంజాణి మండల మీట్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం బుధవారం 10.30 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రెడ్డెప్ప అధ్యక్షతన జరుగుతుందని పెద్దపంజాణి ఎంపీడఓ బాలాజీ తెలిపారు. ఈ సమావేశానికి గ్రామీణ త్రాగునీరు మరియు పారిశుధ్య, విద్యాశాఖ, పట్టుపరిశ్రమ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రెవెన్యూశాఖ పంచాయతీ రాజ్ శాఖ,వ్యవసాయశాఖ విద్యుత్తుశాఖ, ప్రోహిబిషన్, ఎక్సైజ్, ప్రజా ఆరోగ్యం, స్త్రీ, శిశుసంక్షేమము, రోడ్లు, భవనములు, గృహనిర్మాణం, ఉద్యానవనశాఖ అధికారులు, శాశ్వత ఆహ్వానితులు ఈ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## బంగారమ్మకు ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన గ్రామదేవత బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి పాలు పెరుగు తేనె హరిద్రవంతో కూడిన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు రాహుకాలం పూజలు కుంకుమచ్చులు దీపారాధన నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కుప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పెళ్లై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అందరి ఆమోదంతోనే టీడీపీ సంస్థాగత ఎన్నికలు

**నగరి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల ప్రకారం పార్టీ పరిశీలకులు పుత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గణేష్, రాష్ట్ర వన్నీకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి నగరి పట్టణంలో 25, 5, 4, 3వార్డులు సంస్థాగత ఎన్నికలు కార్యకర్తల యొక్క మనోభావాలు స్వీకరించి అందరి ఆమోదంతో వార్డు అధ్యక్ష కార్యదర్శులు బూత్ కన్వీనర్ కో కన్వీనర్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఎన్నికైన ప్రతి సభ్యులు పార్టీ ఆదేశాల ప్రకారం పార్టీకి మా వంతు ఎల్లప్పుడూ కష్టపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు జిల్లా కార్యదర్శి జ్యోతి నాయుడు మాజీ ప్రధాన కార్యదర్శి గుణశేఖర్ ఆలయ మాజీ ధర్మకర్త కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ గౌరీ, సలీము ,మణిగండం, కోదండమ్. ఎంబి శ్రీనివాసులు, డాక్టర్ గుణ, మదన్ కుమార్, శ్రీధర్ , ఎన్ సి శేఖర్ ,ఆకుల అశోకు సెంథిల్ కుమార్, వేలు మురుగన్, గోపీనాథ్. మొదలుకొన వారు పాల్గొన్నారు.



# ఇల్లు కాలిపోయిన నిరాశ్రయులకు ఆర్థిక సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, బల్లవోలు గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు పూరిల్లు కాలిపోయి నిరాశ్రయులైన పిట్ల నాగభూషణం కుటుంబంకు చిల్లకూరు మండల తహశీల్దార్ కే. శ్రీనివాసులు, వీఆర్వో గిరీష్ చంద్ర, స్థానిక టీడీపీ నాయకుడు ఉప సర్పంచ్ దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డిలు కలసి మంగళవారం బియ్యం, బట్టలు, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం మొదలైనవి అందజేశారు.తహశీల్దార్ మాట్లాడుతూ విషయాన్ని స్థానిక శాసన సభ్యుల వారి దృష్టికి తీసుకువెళ్లి లబ్ధిదారుడికి గృహ నిర్మాణ శాఖ వారితో మాట్లాడి తక్షణం పక్కాగృహం మంజూరు చేయిస్తానని తెలిపారు. మంటలలో కాలిపోయినటువంటి. కుటుంబానికి సంబంధించిన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను తక్షణం కొత్తవి మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. నాగభూషణం కుటుంబం ఉప సర్పంచ్ వినయ్ కుమార్ రెడ్డికి, తహశీల్దార్ శ్రీనివాసరావుకి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు రామచంద్రారెడ్డి, దువ్వూరు వేణుగోపాల్ రెడ్డి,వేదనపర్తి జయచంద్రారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు చాకర లక్ష్మీనరసింహం, సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు ధర్మయ్య గారి దేశయ్య, టీడీపీ కార్యకర్తలు కొట్టు రమేష్, సుధాకర్, టార్జాన్, ఇన్నమాల రమణయ్య, ఆర్.రమణయ్య, టి.వెంకటసుబ్బయ్య, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఇ-శ్రమ్ కార్మికులకు శ్రీరామా రక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇ-శ్రమ్ బీమా కార్మికుల రక్షణకు శ్రీరామ రక్ష అని అసిస్టెంట్ లేబర్ అధికారి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉపాధి హామీ సిబ్బందితో ఇ-శ్రమ్ బీమాపై అవగాహన కల్పించారు. ఈ బీమాలో ప్రతి ఒక్క కార్మికుడు నమోదు కావచ్చని తెలిపారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ప్రమాద వశాత్తు చనిపోతే ఇపుడున్న 50 వేల నుంచి 2 లక్షల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. అలాగే శాస్వత అంగవైకల్యం చెందితే ఇచ్చే పరిహారం లక్ష రూపాయలు చేసినట్లు తెలిపారు. గాయపడి పూర్తిగా మంచాన పడితే రెండు లక్షల రూపాయలు పని ప్రదేశంలో తల్లిదండ్రులతో ఉన్న చిన్నారులు గాయపడి వికలాంగులైతే పరిహారం లక్ష రూపాయలు చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరిని బీమా పరిధిలో నమోదు చేయించాలని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎపిడి వరప్రసాద్, ఎపిఓ గిరిబాబు, ఉపాది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి శ్రామికుడు మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బురదగాలి కొత్తపాలెం గ్రామానికి చెందిన ఉపాధి శ్రామికుడు రౌతు శేఖర్ (42) ఉపాధి పనులు చేస్తుండగా సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు, బాధితుల కథనం మేరకు బురదగాలి కొత్తపాలెం పంచాయితీలో ఉపాధి పనులకు రోజు మాదిరి గానే ఇంటి నుండి బయలుదేరిన శేఖర్ ఉపాధి పనిలోకి వెళ్లి పనిచేస్తుండగా చాతి భాగంలో నొప్పి వేయడంతో అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. ఉపాధి శ్రామికుడిగా జీవనం కొనసాగిస్తున్న రౌతు శేఖర్ మృతితో కుటుంబం వీధిన పడిందన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.శేఖర్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. స్థానిక ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఏపీఓ షీలు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధి సిబ్బంది, పలువురు రౌతు శేఖర్ మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, మృతికి సంతాపం కుటుంబానికి సాను భూతి తెలియజేశారు. ప్రభుత్వ సాయాన్ని త్వరితగతిన అందజేస్తామ న్నారు. మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జరుగుతున్న ప్రాంతాల్లో శ్రామికులకు సరైన వసతులు ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ఎండ తీవ్రతకు అనారోగ్య సమస్యల బారీన పడుతున్నారని కొందరు తెలిపారు.



# వక్ఫ్ భూములు పేద ముస్లింలకు చెందాలి : సురేష్ రెడ్డి

**గూడూరు, మేజర్‌న్యూస్:** వక్ఫ్ భూములపై ముస్లీం సమాజానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు, ఎపిఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో వక్ఫ్‌సవరణ చట్టం 2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ భూములను ధనిక ముస్లింలకు అప్పగిస్తూ పేదముస్లింలను అణిచివేశారని విమర్శించారు. ఆ భూములు పేద ముస్లింలకే చందాలని కేంద్ర ప్రభుత్వం నూతన చట్టం చేశారని ఆ చట్టంపై అందరికి అవగాహన ఉండాలని సురేష్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ సవరించిన వక్ఫ్ చట్టంపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ప్రతి బీజేపీ కార్యకర్తకు ఉందని తెలిపారు. ప్రజల్లోకి వెళ్ళి వివరించక పోతే రాబోయే రోజుల్లో ప్రమాదంలో పడే పరిస్థితులు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. వక్ఫ్ భూములను ఆక్రమించుకున్నా, ట్రిబ్యునల్ పేరుతో విక్రయించిన భూములు కోల్పోయిన బాధితులు ఎలాంటి న్యాయ స్థానాలకు వెళ్లకుండా ఉండేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టం చేసిందన్నారు. వక్ఫ్ భూములు నుండి వచ్చే రాబడితో ముస్లింల అభివృద్ధికి చేపట్టాలని అలాంటివేమి చేయకుండా దోచుకునే వారని ఆరోపించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన హిందూ కుటుంబాలకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, భైరప్ప, టీడీ వరప్రసాద్, అబ్దుల్ కలాం ట్రస్టు బోర్డు చైర్మన్ తాజుద్దీన్, కో కన్వీనర్స్ మస్తాన్, కిరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కే.దయాకర్, సీనియర్ నాయకులు ఆరికట్ల బాలక్రిష్ణ నాయుడు, బిందు రెడ్డి, నరేంద్ర, ప్రభాకర్, జీవీ నాయుడు, వెంకటేశ్వర్లు, బాలక్రిష్ణ గౌడ్, దినకర్, మనోజ్, కరుణాకర్ రెడ్డి, గాలి ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు.



# క్యాన్సర్ నివారణ దిశగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**- సచివాలయం సిబ్బంది ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలి**
**- రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇన్చార్జ్ అధికారి ఎం టి కృష్ణబాబు**
**- జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము**
**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ నివారణ దిశగా ప్రతి ఒక్కరికి అవగాహన, ఎన్ సి డి సర్వే ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ , జోనల్ ఇన్చార్జ్ అధికారి ఎం టి కృష్ణబాబు తెలిపారు. మంగళవారం తనపల్లెలోని స్వయం సహాయక సంఘాల భవనాన్ని, సచివాలయంను కృష్ణబాబు, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎం టి కృష్ణబాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు రుణాలను సంబంధించిన అంశాలు కాకుండా ఆరోగ్యపరమైన అంశాలపై కూడా సమావేశంలో చర్చించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులే కాకుండా వైద్య సిబ్బంది కూడా హాజరై ఆరోగ్యపర అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సీజన్ వ్యాధులు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు అందజేస్తున్న కిట్స్ ను సద్వినియోగం చేసుకునేలా ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం లు, ఎన్ సి డి లు సర్వే ప్రక్రియలో చేస్తున్నటువంటి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించి సరైన డేటా తీసుకుంటున్నారో లేదో అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఎన్ సి డి సర్వే ప్రతి మనిషి యొక్క బేసిక్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవడం కోసమేనని, కావున వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రారంభ దశలోని క్యాన్సర్‌ను గుర్తించి నివారణ దిశగా జిల్లాలో మరెన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు. అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇన్చార్జి తనపల్లి సచివాలయం తనిఖీ చేసి సచివాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది అందిస్తున్న టువంటి సేవలను ఆరా తీశారు. 4 సర్వే పక్రియ గుర్తించిన డేటా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కార దిశగా కృషిచేయాలని సచివాల సిబ్బందినీ ఆదేశించారు. పెన్షన్ పంపిణీ, హౌసింగ్, రీసర్వే, తదితరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గత రిసర్వ్ లో ఉన్న దొర్లిన తప్పులను సరిదిద్దేలా పక్కా గా మళ్ళీ రిసర్వ్ చేపడుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ జోనల్ ఇన్చార్జి అధికారి కి తెలిపారు. జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఎన్ సి డి సర్వే ద్వారా కూడా ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహనతో పాటు నివారణ మార్గాలను వైద్య సిబ్బంది తెలియ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.







## రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్ర పరిధిలోని యర్ర వారి పాలెం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వపాలనలో ఐదు సంవత్సరాలలో వ్యవసాయ శాఖను రైతులను గాలికి వదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను, ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ, పనిముట్లు పంపిణీ, పశువుల దాణా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. యర్రావారిపాలెం మండలంలో సుమారు 4లక్షల 36 వేల రూపాయల పైగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు పనిముట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమనాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు రైతులకు వివరించారు. మండలంలోని 50 మంది రైతులకు సబ్సిడీ రూపంలో 50 వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతు కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు, నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతుల కష్టాలు నాకు తెలుసు అనిఅన్నారు.ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించాలని రైతులకు పిలుపు నిచ్చారు.యర్రావారిపాలెం మండలంలో 430 గోకులం షెడ్లను మంజూరు చేసినట్లు రైతులకు తెలిపారు. యర్రావారిపాలెం మండలంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 370 పశువుల దాణా బ్యాగ్ లను మంజూరు చేసిందన్నారు.పశువుల దాణా 50 కేజీల బస్తా ధర రూ"1100 లు,ప్రభుత్వం రాయితీ సబ్సిడీ పోను రైతులకురూ" 555 లకు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.ఈ నెలాఖరిలో అన్నదాత సుఖీభవ 20,000 రూపాయల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

**-"రిమ్స్" కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి సూచన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఆ లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని స్థానిక బైరాగిపట్టెడ లోని "రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్"(రిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ జే.ప్రకాష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం "రిమ్స్" కళాశాల నందు ఎంసీఏ ఎంఎస్సి (కంప్యూటర్స్) సీనియర్ విద్యార్థులకు ఫెయిర్ వెల్ డే (వీడ్కోలు) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత తరుణంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని, వాటికి అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని, అలాగే అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరమని, విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగినా.. జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరువరాదని స్పష్టం చేశారు. వీడ్కోలు సభ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వై.కొండారెడ్డి, డైరెక్టర్లు ఆనంద రెడ్డి, విజయ్ రెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ పి.నిరంజన్ రెడ్డి, పి.మధుర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమల మిషన్ ఆసుపత్రికి డయాలసిస్ యంత్రాల వితరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** 30 లక్షల రూపాయల విలువైన 4 డయాలసిస్ యంత్రాలను విరాళంగా ఇచ్చే కార్యక్రమం సోమవారం రాణి పేట మిషన్ ఆసుపత్రి ఆవరణలో జరిగింది.ఈ కార్యక్రమానికి తిరుమల మిషన్ హాస్పిటల్ డైరెక్టర్ బూమా పార్థసారథి అధ్యక్షత వహించారు. రాణిపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు విమల్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజన్బాబు మరియు గౌరవ అతిథిగా ఆస్ట్రేలియాలోని గ్రాండ్ వ్యాలీ రోటరీ భవిష్యత్ గవర్నర్ హాజరయ్యారు.రంగరాజన్ చిదంబరం పాల్గొని ప్రత్యేక ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమంలో 400 విలువైన 4 డయాలసిస్ యంత్రాలను అందజేశారు.రాణిపేట రోటరీ అసోసియేషన్ నుండి 30 లక్షలు వచ్చాయి. తిరుమల మిషన్ హాస్పిటల్ డైరెక్టర్ భూమా పార్థసారథి అంగీకార ప్రసంగం చేస్తూ ఇలా అ న్నారు: తిరుమల మిషన్ హాస్పిటల్ అభివృద్ధి చెందుతోంది.2018 లో 2 డయాలసిస్ యంత్రాలతో చికిత్స అందించబడింది. సేవా స్ఫూర్తితో తిరుమల మిషన్ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు తక్కువ ఖర్చుతో ఈ చికిత్సను అందిస్తున్నారు.ప్రస్తుతం రాణిపేట రోటరీ క్లబ్ ఆసుపత్రికి ఖర్చుతో 4 అదనపు డయాలసిస్ యంత్రాలను అందించింది. దీని ద్వారా పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో డయాలసిస్ చికిత్స విస్తృత శ్రేణి సేవలతో అందించబడుతుంది.ఈ ఆసుపత్రి కూడా విస్తరణ పనులు జరుగుతున్నాయి.దీనివల్ల భవిష్యత్తులో ఎక్కువ మంది పేదలకు తక్కువ ఖర్చుతో చికిత్స లభించే అవకాశం ఉంటుంది.ఆయన ఈ విధంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ గవర్నర్లు చంద్రబాబు,నిర్మల్ రాఘవన్, కమ్యూనిటీ సర్వీస్ నిర్వాహకులు సినీవాసన్, కవితవేలు,రోటరీ క్లబ్ కార్యదర్శి సెంథిల్,కోశాధికారి వాసు, పలువురు పాల్గొన్నారు.చివరగా, తిరుమల మెషిన్ హాస్పిటల్ సిఇఓ ఆనంద్ రంగాచారి కృతజ్ఞతలు తెలిపారు.





## రాష్ట్రంలో తిరుపతి జిల్లా స్థూల జాతీయోత్పత్తిలో మొదటి స్థానానికి వచ్చేలా కృషి చేయాలి

**- జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలు ఉన్నాయి**
**- రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు**
**- రాష్ట్రంలో జిల్లాని అభివృద్ధి లో ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తిరుపతి జిల్లా స్థూల జాతీయోత్పత్తి లో మూడవ స్థానంలో ఉంది రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి వచ్చేలా కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇంచార్జ్ అధికారి ఎం టి కృష్ణ బాబు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తిరుపతి జిల్లా స్థూల జాతీయోత్పత్తి లో మూడవ స్థానంలో ఉంది రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి వచ్చేలా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పారిశ్రామికవేత్తలకు మన జిల్లాలో ఉన్న వనరులు, అవకాశాల గురించి తెలియజేసి పరిశ్రమలు నెలకొల్పేలా ఆకట్టుకోవాలన్నారు. మన జిల్లాలో హోటల్ టూరిజం, మెడికల్ టూరిజం కేరళ తరహాలో మన జిల్లాలో కూడా నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఆ దిశగా తిరుపతి జిల్లాలో కూడా మెడికల్ టూరిజం ను తిరుపతి జిల్లాలో అభివృద్ధి పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ముఖ్యంగా తిరుపతి జిల్లాలో మెడికల్ టూరిజం, లీజర్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారని అన్నారు. సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి వారు లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలకు అనుగుణంగా అధునాతన నైపుణ్య శిక్షణ ఇచ్చి నైపుణ్య అభివృద్ధిని పెంచుకునేలా మెలకువలను పాటించాలని తెలిపారు. పరిశ్రమలకు తగ్గ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హార్వెస్టింగ్ అనే అధునాతన సాంకేతికను ఉపయోగించి పంట దిగుబడి లో అధునాతన పద్ధతులను పాటిస్తూ పంట దిగుబడులను పెంచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ వారు ఇచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తు, ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని. అనుకున్న సమయంలోపు లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు ఇంకా అభివృద్ధి చెందాలంటే చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని జిల్లాను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, మునిసిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ట్రైన్ ని కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డిఓలు కిరణ్మయి, రామ్మోహన్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందించే వైద్యంలో నో కాంప్రమైజ్ : ఎమ్మెల్యే గురుజాల

**– జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం సహించం....**
**– వైద్యుల నిర్లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఓ నాయకులను కోల్పోయింది...**
**– శ్రీ దుర్గ మృతిపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదించండి...**
**– చిత్తూరు శాసనసభ్యులకు గురజాల జగన్మోహన్**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్యానికి పెద్దపీట వేసి ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించే రోగులకు మెరుగైన వైద్యం అందించే దిశలో చర్యలు చేపట్టడం జరిగిందని అయితే అందుకు భిన్నంగా చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వ్యవహరిస్తున్నారని చిత్తూర్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డిఆర్సి సమావేశంలో పాల్గొన్న గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని పేద ప్రజల వైద్యంలో మెరుగైన సేవల కోసం ప్రభుత్వం ఏం వో యు ద్వారా అపోలో యాజమాన్యానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయిన ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రజలకు అందుతున్న వైద్యంపై విమర్శలు ఎక్కువగా వినిపిస్తుందని అన్నారు. చిన్నాచితక వైద్యానికి సైతం ఇతర



ఆసుపత్రులను ఆశ్రయించాలని రిఫర్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎం ఓ యు నిబంధనలను ఆసుపత్రి యాజమాన్యం పాటిస్తున్నదా లేదా అని కూడా తెలియడం లేదన్నారు దీనిపై ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు శ్రద్ధ వహించడం లేదో అర్థం కావడం లేదన్నారు. గత మాసం తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ దుర్గా అనే మహిళనాయకురాలు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిని ఆశ్రయిస్తే అక్కడ ఆ సమయంలో విధుల్లో ఉన్న ప్రైవేటు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారా శ్రీ దుర్గా మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆమె మృతికి ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని తనకుతెలిసిన వెంటనే ప్రజాప్రతినిధిగా తాను శ్రీ దుర్గా మృతి గురించి తక్షణమే సి ఎం ఓ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాంటి పరిస్థితి ఉన్న జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో అనేక మార్పులు చేపట్టవలసి ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆశ్రయించే రోగుల పట్ల వారి ఆరోగ్యం పట్ల అలసత్వం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో కాంప్రమైజ్ కానని రోగులకు మెరుగైన అపోలో వైద్యులు, ప్రభుత్వచర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే శ్రీ దుర్గా మృతి పై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి విచారణ చేపట్టి ఆ నివేదికను ప్రభుత్వంతో పాటు జిల్లా మంత్రికి, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా వైద్య సేవలు ఉండాలన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో పలు సమస్యలపై డిఆర్సి మీటింగ్ నందు సమీక్షించారు అందులో గంగాధర్ నెల్లూరు నుండి చిత్తూరు మీదుగా తిరుపతికి వెళ్లే భారీ వాహనాలను కట్టమంచి చెరువు వైపుగా మళ్లించాలని అప్పుడే నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పడుతుందన్నారు అలాగే రోడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల పనుల కారణంగా ఈ పనులలో వచ్చే వ్యర్థాలను చెరువులలో వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్ ద్వారా అభివృద్ధి పనుల నిమిత్తం వచ్చే నిధులను నియోజకవర్గాలలోని పరిస్థితుల బట్టి నిధులు కేటాయించాలని అవసరమైతే అదనపు నిధులను కూడా కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పి సీఈఓకు సూచించారు.



# శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం : టిటిడి ఈఓ శ్యామల రావు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియడంతో టిటిడి అదనపు వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో వీరబ్రహ్మంలతో కలిసి ఆయన మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి మెట్టు మార్గంలో టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుండి సరైన సహకారం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోవాలాలు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు, భక్తుల నుండి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుని, మరింత మెరుగైన పటిష్టమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుండి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడాన్ని మరియు టోకన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి పటిష్ఠ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, టిటిడి డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాను హార్టికల్చర్ హబ్ మార్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి....**

పరిష్కారానికి కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. మామిడి రైతుల సమస్యలకు పరిష్కారం చూపడానికి చర్యలు చేపడుతున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మామిడి రైతుల నాదుకోవడానికి మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా జిల్లా యంత్రాంగంతో కలసి కృషి చేస్తున్నాం అని తెలిపారు. ప్రధానంగా పి జి ఆర్ ఎస్ లో అందే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాల్సి ఉంది. మండలాలలో వి ఆర్ ఏ లు, సర్వేయర్లు చిత్తశుద్ధి తో పని చేయాలి, మ్యుటేషన్, వెబ్ ల్యాండింగ్ వంటి సమస్యల పరిష్కారం చూపాలని రెవెన్యూ యంత్రాంగాన్ని మంత్రి ఆదేశించారు. డ్వామా అధికారులు భూ గర్భ జల మట్టం పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరంచిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ పేద పిల్లలకు మానసిక వికాసం, పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, నరేగా, ఎం పి ల్యాడ్స్ నిధులతో అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల పై దృష్టి పెట్టాలి అని అన్నారు. భూగర్భ నీటి మట్టం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువులు, సప్లయ్ ఛానల్ లలో మరమ్మత్తులు, పూడిక తీత పనులు చేపట్టాలి. నియోజకవర్గం, మండలాల వారీగా చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేయాలి. నేషనల్ హెల్త్ మిషన్ కింద వైద్య ఆరోగ్య శాఖకు మంజూరైన నిధులతో సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని ఆసుపత్రుల భవన నిర్మాణ



పరిస్థితులు, సిబ్బంది వివరాలు కేటాయించిన నిధులు వాటి వినియోగం సంబంధించిన సమగ్ర సమాచారం అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను జెడ్పి సిఈఓ ను ఆదేశించారు. వీటితోపాటుమామిడి దిగుబడి జిల్లాలో అధికంగా ఉన్నందున ప్రాసెసింగ్ కంపెనీ ల వారి వద్ద ఉన్న పల్ప్ ఎగుమతి విషయమై సంబంధిత శాఖ తో చర్చించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాల ప్రోత్సాహకాలతో అర్హులైన వారికి ఋణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మున్సిపాలిటీ లలో మరియు పంచాయతీలలో కేటాయించిన నిధులను అధిక భాగం తాగునీటి సమస్య పరిష్కారానికి కేటాయించేలా చర్యలు చేపడుతున్నాం. జెడ్పి సిఈఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు రానున్న నెల రోజుల్లో త్రాగు నీరు, రోడ్ల నిర్మాణానికి సంబంధించి పనులు పూర్తి చేయాలి అని అధికారులకు ఆదేశించారు అలాగే భూగర్భ జలాల నీటి మట్టంకు సంబంధించి జిల్లాలోని 31 మండలాలలో చివరిస్థానం లో గుడిపల్లి మండలం ఉందని, కుప్పం నియోజకవర్గం లో కూడా నీటి మట్టం తక్కువగా ఉన్నదని, నీటి మట్టం పెంపునకు ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద పనులు చేపట్టడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో నరేగా కింద గోకులం షెడ్ లు, సి సి రోడ్ లు, ఇతర సంబంధిత పనుల నిమిత్తం రూ.88 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, ఇందులో ఎస్ సి ఎస్ టీ హ్యాబిటేషన్ లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయించాలని, ఒండు నెలలుగా వేజ్ కాంపొనెంట్ కూడా పెండింగ్‌లో ఉందని, నిధుల విడుదలకు కృషి చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులా దృష్టికి తీసుకు రావడం జరిగింది. మెటీరీయల్ కొంపొనెంట్స్ జిల్లాకు రూ.140 కోట్లు మంజూరు కాగా ఇందులో రూ.114 కోట్లతో బి.టి రోడ్లు, గోకులం షెడ్ లు తదితర పనులు పూర్తి చేశాం. జిల్లాకు మరిన్ని గోకులం షెడ్‌ల నిర్మాణాలు అవసరం ఉంది అని అన్నారు అలాగేసాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాల మైనర్ మేజర్ రిపేర్ ల లో భాగంగా 46 హాస్టల్ లకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఈ నిధులను విడుదల చేసినట్లయితే రెండు నెలల్లో ఈ పనులను పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 70 వేల హెక్టార్లలో మామిడి పంట ఉంది. ఒక హెక్టారుకు 3 నుండి 3.5 టన్నుల పంట దిగుబడి వస్తుంది. దీని ప్రకారం 5.5 లక్షల టన్నుల మామిడి దిగుబడి ఉంది అని తెలిపారు. మామిడి గిట్టుబాటు ధర



ప్రస్తుతం ఒక టన్నుకు రూ.25 వేల వరకు ఉన్నది. మామిడి రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నుండి ప్రోత్సాహకాలు అందేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. జిల్లాలో ఈ నెల 4 వ తేదిన కురిసిన వర్షానికి జరిగిన పంట నష్టం నకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల ద్వారా సిద్ధం చేయడం జరిగింది తెలిపారు. జిల్లాలో 256 అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, విద్యుత్ కనెక్షన్ లకు సంబంధించి పనులు పూర్తి కావలసి ఉందని, నిధులు మంజూరైన వెంటనే పనులు పూర్తి చేస్తాం అన్నారు. రహదారులలో గుంతలు పూడ్చడం, రహదారి మరమ్మత్తుల పనులకు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు బిటి రోడ్లు, అప్రోచ్ రోడ్ లు నిర్మాణానికి రూ.61 కోట్లతో పనులు చేపట్టి బిల్లులు అప్ లోడ్ చేశామని, ఇంకా రూ.27 కోట్లతో పనులు చేపడుతున్నాం. ఇందులో చిత్తూరు – వేలూరు, యాదమరి – గుడియాత్తం రోడ్డు నిర్మాణం చేపట్టాం అని మంత్రి దృష్టికి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రోడ్ల ల నిర్మాణానికి రూ.159 కోట్లతో మంజూరు చేపట్టడం జరిగింది. ఇందులో అధిక శాతం ఎస్ సి ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాలలో రోడ్డు నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నామని రూ.19.47 కోట్ల నాబార్డ్ నిధులతో నియోజకవర్గాల వారీగా రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇందులో దాదాపు రూ.9 కోట్లు కుప్పం నియోజకవర్గానికి కేటాయించాం అని. త్వరలో టెండర్‌లు పిలవడం జరుగుతుంది అని తెలిపారు. చిత్తూరు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న వైద్య నిపుణుల సంఖ్య పెరగవలసి ఉన్నది. పారా మెడికల్ సిబ్బంది 160 మంది వరకు ఉన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫరల్స్ తగ్గాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అత్యవసర వైద్య సేవల కొరకు సిఎంసి, స్విమ్స్ ఆసుపత్రులకు వెళ్ళనవసరం లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయాలని అపోలోయాజమాన్యం కు సూచించామన్నారు. పెనుమూరు మండలంలో జల్ జీవన్ మిషన్ ద్వారా 15 కొత్త తాగు నీటి ట్యాంక్ లు మంజూరు కావడం జరిగింది, 15 వ ఆర్థిక సంఘం , జెడ్ పి నిధుల ద్వారా పనులు పూర్తి చేయాలి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డీఎఫ్ఓ భరణి, డిఆర్ఓ మోహన్ కుమార్ తోపాటు జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు రూ.6.30 లక్షల బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ళను ఉచితంగా పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి

**చిత్తూరు, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల 18 మంది విభిన్న ప్రతిభావంతులకు ఎంపి ల్యాడ్స్ నిధుల నుండి ఒక్కొక్కటి రూ.6.30 లక్షల విలువ గల బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ళను మంగళవారం చిత్తూరు కలెక్టరేట్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్, కె. మురళి మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీమతి విద్యాధరి, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏ.వై. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ గాయకులు మృదుల, కృష్ణ చైతన్య దంపతులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ గాయకులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో సినీ గాయకులు మృదుల, కృష్ణ చైతన్య దంపతులు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల గాయకుడు కృష్ణ చైతన్య మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దర్శనం మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని అన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బీంగానపల్లి పంచాయతీ రాంపల్లి గ్రామంలో



విద్యుత్ షాక్‌కి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే గోవిందప్ప కుమారుడు మనీ(32) తన సొంత ఇంటి నిర్మాణంలో భాగంగా గోడలకు నీళ్ల పడుతుండగా బోరుకువేసిన వైర్ టచ్ కావడంతో విద్యుత్ షాక్కు గురై నీటి సంపు లో పడ్డాడు గమనించిన స్థానికులు హుటాహుటిన ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించాడు అని తెలిపారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వేసవి శిక్షణ తరగతులకు అనూహ్యస్పందన

**పలమనేరు, మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఈనెల 1వ తేదీ నుంచి జరుగుతున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులకు అనూహ్య స్పందన లభిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యద ర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు పద్యం, కథ,ఆట, మాట, రాత ద్వారా తెలుగు భాషను, నైతిక విలువలను నేర్పిస్తున్నట్లు తెలిపారు.40 నుంచి 50 మంది వరకు పిల్లలు హాజరవుతున్నారన్నారు. పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించి, తెలుగు భాష పట్ల అభిరుచినే కలిగించే దిశగా ఈ తరగతులను గత పుష్కర కాలంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.




## మంత్రి నారా లోకేష్ కలిసిన విజయ్ కుమార్ నాయుడు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అమరావతి లో ఓజిలి తెలు



గుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జల పూడి విజయ్ కుమార్ నాయుడు మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలి శారు. మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరిస్తూ విజయ్ అన్న ఎలా ఉన్నావ్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఓజిలి మండల పరిస్థితుల గురించి మంత్రి నారా లోకేష్. పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనులు పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు . మండలంలోని అభివృద్ధి పనులను తెలియజేశారు . సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపి సూళ్ళూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన మంత్రి నారా లోకేష్ బాబు కు తెలియజేశారు. ఎమ్మెల్యే ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గంగ జాతరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలో జాతర సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని నగర పాలక ఆరోగ్యాధి కారి డా.లోకేష్ పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలను ఆదే శించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు.. మంగళవారం బజార్ వీధిలో నడివీధి గంగమ్మ ప్రతిష్టించే ప్రాంతాల ను పరిశీలించారు. పారిశుద్ధ్య పరంగా చెప్పటాల్సిన ముందస్తు ఏర్పాట్లుపై పరిశీలించారు. నగరంలో బజారు వీధితో పాటు, మిగిలిన ప్రాంతాల్లో నిర్వహించే జాతర ప్రాంతాల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. జాతర జరిగే రెండు రోజుల పాటు ఎప్పటికప్పుడు పరిసరాలలో శుభ్రంగా ఉంచడం, వ్యర్థాలను తొలగించే పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు నగరంలో చర్చి వీధి, బజార్ వీధి ప్రాంతాల్లో ఎంహెచ్వో డా లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ప్లాస్టిక్ దుకాణాలపై దాడులు



నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా నిషేధిత సింగల్ యూస్ ప్లాస్టిక్ లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఆరు దుకాణాలకు రూ.18 వేల అపరాధ రుసుం విధించి వసూళ్ల చేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు మేస్త్రీలు పాల్గొన్నారు.

## నూతన పరిశ్రమకు ఎమ్మెల్యే బొజ్జల శంకుస్థాపన

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి రాచగున్నేరి వద్ద ప్రభుత్వం నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే ఏపీ ఎం ఎస్ ఎం ఈ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ పాలసీ 4.0 కార్యక్రమానికి ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాబోవు 20 సంవత్సరాలు దృష్టిలో ఉంచుకుని యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న ఎమ్మెస్ ఎంఇ ఇంట్రప్రెనర్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టగా ఆ కార్యక్ర మానికి శ్రీకాళహస్తిలో కూడా శంకుస్థాపన చేయడం చాలా సంతో షంగా ఉందని రాబోవు రోజులలో యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు. మోహన్ నాయుడు. జి విజయ్ కుమార్. రంగినేని చెంచయ్య నాయుడు. బత్తి రెడ్డి. తాటి పర్తి రవీంద్ర నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన పోలేరమ్మ జాతర

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో పోలేరమ్మ జాతర



మంగళవారం వైభవం గా ప్రారంభమైంది. ఈ జాతర రెండు రోజుల పాటు జరుగు తుంది. పట్టణం భక్తజన సంద్రంగా మారింది. నాయుడుపేట పట్ట ణం లో వెలసిన పోలేరమ్మ జాతర మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పో టెత్తారు. దేవాదాయశాఖ అధికారులు సంప్రదాయబద్ధంగా పోలేరమ్మకు తీర్థ ప్రసాదాలు సమర్పించారు. గుడిలో పూజలు చేసి డప్పు వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ పోలేరమ్మ గుడి వద్దకు ఊరేగింపుగా వచ్చి సారెను బహుకరించారు. పోలేరమ్మ జాతర సందర్భంగా గుడిని పూలు, విద్యుత్ దీపాలతో అలకరించారు. భక్తుల అందరికి పోలేరమ్మ దర్శన భాగ్యం కలిగేలా సహకరించాలని దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. పోలేరమ్మ జాతరలో దేవత మూర్తుల నృత్యాలతో చూపరులను అలరించాయి. కొందరు భక్తులు దేవతామూర్తుల వేషధారణలతో ప్రదర్శనలు నిర్వహించారు.అమ్మవారి దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుంచి బారులు తీరారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవ వేడుకలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని. బొమ్మాయిపల్లి గ్రా మంలో వెలసిన శ్రీవీర బ్రహ్మేంద్రస్వామి దేవస్థానం 42వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నుండి వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం నుండి శనివారం వరకు ప్రతిరోజు గణపతి పూజ, కలశ పూజ, అభిషేకం, హోమాలు, రథోత్సవం, అన్నదాన కార్యక్రమం, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యనిర్వాహకులుగా కె.పట్టాభి, కె.మునస్వామి, కె.నారాయణస్వామి, కె.రవి, కె.రమేష్, బొమ్మాయిపల్లి గ్రామస్తులు వ్యవహరిస్తున్నారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో మంగళవారం మండల వ్యవ సాయ శాఖ అధికారి జి.అప్పో



జి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్,టిటిడి బోర్డు మెంబర్ వి. శాంతారామ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పార్టీ యూనిట్ ఇన్చార్జిలు గుంజార్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇ.విజయరామిరెడ్డి,చంద్ర, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్,పి.వి.నాగరాజ్, ఆర్.ఎస్.మణి, నారాయణరెడ్డి,మునిరెడ్డి,రైతు అధ్యక్షులు యుగేంద్ర రెడ్డి,మాజీ రెస్కో మెంబర్ విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ మెంబర్ నాగరాజ్,ఈడుగ రమేష్,అనసూయమ్మ, శ్యామల,సుగుణమ్మ,మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## అవసరమైన పనులను గుర్తించి కూలీలకు ఉపాధి కల్పించాలి : పిడి శ్రీనివాస ప్రసాద్

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ నిరుపేద కూలీలందరికీ రోజువారి ఉపాధి అవకాశాలుగా అవసరమైన పనులను గుర్తించి పని కల్పించా లని డిఆర్ డిఏ పిడి శ్రీనివాస్ ప్రసాద్ సూచిం చారు .మంగళవారం ఆయన దొరవారిసత్రం మండల పరిషత్ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఉపాధి



హామీ పథకం ఏపీవో,టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు మండలాల్లోని ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేద కూలీలందరికీ ప్రభుత్వం నిర్ణయించిన దినసరి కూలి అందేలా అవసరమైన పనులను గుర్తించి పనులు జరిపించాలని వెల్లడించారు.రోజువారి నిర్ణయించిన కూలి నగదు వారికి అందేలా పనులు చూపించాలని పేర్కొన్నారు.ప్రధానంగా వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కూలీలు పనిచేసే ప్రాంతంలో వారికి అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల ఏర్పాటు, సేద తీర్చుకునేందుకు షెల్టర్, ప్రాథమిక చికిత్స కిట్ లన్నిటిని ఉపాధి కూలీలకు ఏర్పాటు చేయాలని సూచించారు. వడదెబ్బ బారినపడి కూలీలు ప్రమాద స్థాయికి చేరితే అందుకు ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల జీవనోపాధికి అమలు చేస్తున్న పథకాన్ని ప్రజలకు చేరువ చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీడీ ప్రేమ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల ఏపీవో ఉషారాణి,ఫీల్డ్ అసిస్టెంట్,ఆరు మండలాల ఏపీవోలు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వేగంగా కట్టమంచి చెరువు పూడికతీత, సుందరకరణ పనులు

**- పనులు పరిశీలించిన జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు కట్టమంచి చెరువులో జరుగుతున్న పూడికతీత, సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఇరిగేషన్ అధికారులతో కలిసి కట్టమంచి చెరువులో జరుగుతున్న పనులను పరిశీలించారు. కట్టమంచి చెరువు గట్టు పటిష్ట పరచడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. వర్షాకాలం ముందుగానే పూడికతీత పనులు పూర్తి చేయడానికి వీలుగా పనులు వేగంగా చేపట్టాలని మంత్రి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు .పూడికతీత పనులు జరుగుతున్న తీరు ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి,ఎమ్మెల్యే గాంధీ రోడ్డు ను పరిశీలించారు. రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని నగర కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహు లు, ఇతర నాయకులు, ఇరిగేషన్, నగరపాలక అధికారుల్లు పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన మాలతి

**కేవిబి పురం, మేజర్ న్యూస్:** కేవిబి పురం మండలానికి నూతనంగా వచ్చిన వెంకట బాలకృష్ణ మాలతి విధులు చేపట్టారు. తన ఛాంబర్ కేవీపీ పురం మండల ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియ చేశారు. అలాగే మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, రాయపేట సర్పంచ్ బాలాజీ, చెంగారెడ్డి, కరపారెడ్డి కంద స్వామి, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వారితో మాట్లాడుతూ ప్రజలు అన్ని పంచాయతీ నుండి వారి సమస్యలను ప్రతి శనివారం పని దినాలలో వచ్చి తమ సమస్యలను వినతి పత్రాల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడమే నా ధ్యేయమని ఎంపీడీవో తెలిపారు.



## వ్యవసాయ పద్ధతులపై రైతులకు డిజిటల్ తరగతులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని గాదంకి సచివాలయంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారారైతులకు పంట సాగులో ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అధికారిని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ ద్వారా పంటల సాగులో రైతులకు ఉపయోగపడే యాపిల్ గురించి తెలియజేశారు. డిజిటల్ పేమెంట్స్ ద్వారా ఫోన్ పే గూగుల్ పే యూపీఐ ద్వారా డబ్బులు పంపడం అందుకోవడం తెలియజేశారు. యూ ట్యూబ్లో వ్యవసాయ చానల్స్ పాడిపంటలు తెలుగు బడి రైతు నేస్తం వంటి చానల్స్ ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు.



## కత్తిరపల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిరసన



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తిరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన సిబ్బంది నల్ల బ్యాడ్జితో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భువనేశ్వరి మాట్లాడుతూ ఏఎన్ఎం, సూపర్వైజర్లు యొక్క క్వాలిఫికేషన్ ,వర్క్, సామర్థ్యం మరియు జీతాల మీద ఎంఎల్ హెచ్ పి లు వివిధ సామాజిక మాధ్యమాలలో చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన ఆరోగ్య సిబ్బంది , నిరసన కార్యక్రమము చేయడం జరిగింది.

## తిరుపతి రూరల్ మండలంలో గాలివాన భీభత్సం

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని అవిలాల, సాయినగర్, లింగేశ్వర నగర్, మల్లంగుంట, రామానుజపల్లి, సి.గొల్లపల్లి, పైడిపల్లి, పేరూరు, తుమ్మలగుంట, చెర్లోపల్లి గ్రామాల్లో మంగళవారం పెను గాలులు బీభత్సం సృష్టించాయి. భారీ వృక్షాలు నేల కూలగా చాలా చోట్ల జాతర్లకు ఆహ్వానం పలుకుతూ ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు చిరిగిపోయాయి. సి.గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ రవి కారుపై వేపచెట్టు విరిగి పడటంతో ధ్వంసమైంది. అదే గ్రామంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వాగతం పలుకుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, గ్రామాల్లో కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అన్నీ ధ్వసమయ్యాయి. విద్యుత్తు తీగలపై చెట్టు కొమ్మలు పడి చాలా చోట్ల విద్యుత్తు అంతరాయం చోటు చేసుకుంది. జాతర సమయంలో పల్లెల్లో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు చీకట్లో పండుగ జరుపుకునే పరిస్థితి వచ్చింది. అయితే విద్యుత్తు శాఖ సిబ్బంది సకాలంలో మరమ్మతులు చేసి జాతర జరిగే ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను పునరుద్ధరింప పనులు చేస్తున్నారు.



## గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు

**- ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం టి కృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్, వెంకటేశ్వర్**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇంచార్జ్ ఎం టి కృష్ణ బాబు అన్నారు. మంగళవారం కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్, వెంకటేశ్వర్ తో కలిసి గంగిరెడ్డిపల్లి, విలేజ్ హెల్త్ క్లినిక్లను తనిఖీ చేశారు. వన్ జీరో ఫోర్ వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని ఆదేశించారు. గర్భవతులు బాలింతలు పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. చంటి బిడ్డలకు వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ నందు బిపి ,షుగర్, థైరాయిడ్ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. టెలి మెడిసిన్ ద్వారా మందులు సరఫరా చేస్తున్నారు అని మెడికల్ సూపరింటెండెంట్ నీ అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అంగన్వాడి సెంటర్లను సందర్శించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియాకి సంబంధించిన టెస్టింగ్ కిట్స్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏఎన్ఎం లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఆనందమూర్తి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గెజిటెడ్ కాలనీలో మద్యం బాటిళ్ల మోత

**- రహదారికి అడ్డంగా తాగి పారేసిన సీసాలు**

**మంగళం, మేజర్ న్యూస్:** మంగళం వద్ద గల సప్తగిరికాలనీ పంచాయితీ పరిధిలోని గెజిటెడ్ కాలనీ ప్రధాన మార్గం వద్ద బీరు బాటిళ్ళశుద్ధి కేంద్రం నిర్వహిస్తూ, ఇష్టానుసారం వ్యవహరిస్తున్నట్టు, రహదారికి అడ్డంగా బ్రాందీ, బీరు బాటిళ్ళ పరిశ్రమ నిర్వహిస్తూ, ప్రజలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నట్టు అక్కడి స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ వందలాది మంది వాహన దారులు, బాటసారులు వెళ్ళే ప్రధాన రహదారికి అడ్డదిడ్డంగా తాగి పడేసిన బాటిళ్లను క్లీనింగ్ పేరుతో ఇక్కడకు తెచ్చి పెద్ద పెద్ద రాశులుగా పోస్తున్నారు. జనావాసాల్లో ఉన్న ఈ పరిశ్రమకు ప్రభుత్వం నుంచి అన్నీ అనుమతులు ఉన్నాయో? లేదో? తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఈ విషయంపై పరిశ్రమ నిర్వాహకుడికి అనేక మార్లు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా, సదరు నిర్వాహకుడు స్థానికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు ఆరోపించారు. ఇందువల్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ విషయంపై తత్సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## బి.యస్.ఎన్.ఎల్.అడ్వైజరీ కమిటీలో దళిత మహిళకు చోటు

**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపిన సునీత**

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** బి.యస్.ఎన్.ఎల్. అడ్వైజరీ కమిటీలో దళిత మహిళ సునీతకు చోటు దక్కింది. తన భర్త, టీడీపీ నాయకుడు సౌందర్య రాజు సహకారంతో సామాజిక కార్యక్రమాలతో పాటు తెలుగు దేశం పార్టీ బలోపేతానికి అందించిన సేవలను గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., సునీతకు టీ.ఏ.సీ.అడ్వైజరీ కమిటీలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ.., కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు లేఖ రాశారు. స్పందన కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ఆమెకు బి.యస్.ఎన్.ఎల్.అడ్వైజరీ కమిటీ సభ్యురాలిగా పని చేసే అవకాశం కల్పిస్తూ .. ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సహకరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మంగళ వారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన సునీత..,పుష్పగుచ్ఛాన్ని అందించి.., ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మాజీ మండల అధ్యక్షులను పరామర్శించిన టిడిపి నాయకులు

**కుప్పం, మేజర్ న్యూస్ :** అనారోగ్య కారణంగా కుప్పం పి ఇ ఎస్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యం ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు సుబ్రహ్మణ్యం కుప్పం మండల టిడిపి మాజీ అధ్యక్షులుగా పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేస్తూ బాధితుడికి మరో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం బాధితుడి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, బెండన కుప్పం బాబు, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తిరుపతి గంగమ్మ చాటింపు మహోత్సవం

**- 16 రోజులు పాటు అంగరంగ వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర**



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో కుప్పం గ్రామదేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా గంగమ్మ జాతర చాటింపు మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అంకురార్పణ నిర్వచించారు. వేద పండితులు పంచామృతాలతో అమ్మ వారికి అభిషేకం నిర్వహించి.. జాతరను వైభవోపేతంగా ప్రారంభించారు. శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా చాటింపు కార్యక్రమంలో భాగంగా కోడిమాను పూజ, పెద్ద బావి దగ్గర గంగ పూజ నిర్వహించి, జాతరకు వచ్చే భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి, తలపై కలశంతో అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో కోడిమాను పూజతో అంకురార్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆపై పట్టణంలోని పెద్దబావి వద్దకు చేరుకుని గంగ పూజ నిర్వహించారు. ముత్తు మారెమ్మ వారికి ప్రత్యేక అభిషేకాధి కార్యక్రమాలతో పాటు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి అంబలి సమర్పించి, పట్టణంలోని సరిహద్దు పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్రవిడ కూడలిలోని కుప్పం పట్టణంలో మూడు రాష్ట్రాల ప్రజల నుండి విశేష పూజలు అందుకుంటూ, నమ్మిన భక్తుల కొంగు బంగారంలా వెలసిన అమ్మవారి జాతర కార్యక్రమం 16 రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో 15వ రోజు శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 16వ రోజు బుధవారం అమ్మవారి విశ్వరూప దర్శనంతో జాతర ముగీయ నున్నట్టు ముగియనున్నట్టు తెలిపారు. అమ్మవారి జాతరకు విచ్చేసే అశేష భక్త జనాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ముందస్తు ఏర్పాట్లను నిర్వహించనున్నట్టు తెలిపారు.

# వైభవంగా పద్మావతి పరిణయోత్సవాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

అలంకరించారు.

**మొదటిరోజు వైశిష్ట్యం...** పద్మావతి పరిణయోత్సవాల్లో మొదటిరోజు అంటే వైశాఖశుద్ధ నవమిరోజైన మంగళవారం మలయప్ప స్వామివారు గజవాహనాన్ని అధిరోహించగా ఉభయనాంచారులు పల్లకిపై పరిణయోత్సవ మండపానికి వేంచేశారు. వివిధ హంగులతో శోభిల్లుతున్న ఈ పెండ్లిమండపంలో నిత్య నూతన వధూవరులైన శ్రీ స్వామివారికి, అమ్మవార్లకు ఎదుర్కోలు, మాల పరివర్తనం, పూలబంతులాట, నూతన వస్త్రసమర్పణ కోలాహలంగా జరిగాయి. ఆ తరువాత స్వామివారికి కొలువు (ఆస్థానం) జరిగింది. ఈ క్రతువుల అనంతరం చతుర్వేద పారాయణం, మలహారి, దేశిక, సౌరాష్ట్ర, వారహి, కదన కుతూహల, నీలంబారి వంటి వివిధ రాగ- తాళ-వాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పిదప ఆర్జిత భక్తులకు వస్త్ర బహుమానం, ప్రసాద వితరణ జరిగింది. ఆ తరువాత శ్రీదేవి భూదేవి సహితుడైన స్వామి అశేష భక్తజనం మధ్య ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేయడంతో తొలిరోజు వివాహ వేడుక ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## దళిత విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోండి

**చిత్తూరు ఎమ్మెల్యేకి ఏపీఇసీఇయు జి-3045 విజ్ఞప్తి**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గత ఐదు నెలలుగా చిత్తూరు జిల్లాలోని ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో సిబిడి గ్యాంగ్‌లో తొలగించినటువంటి గణేష్ అనే దళిత కార్మికుడిని విధుల్లోకి తీసుకుని, అతని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఇ సిఇఏ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు సోమవారం ఎమ్మెల్యేని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో ఎమ్మెల్యేని సత్కరించిన అనంతరం వారి సమస్యను వివరించారు.

సుధాకర్ మాట్లాడుతూ ఆరు నెలల క్రితం గణేష్ అనే దళిత కార్మికుడిని విద్యుత్ సంస్థలోని కాంట్రాక్టర్ నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరిగిందన్నారు. తాము అసోసియేషన్ తరపున పోరాడగా, అతనికి సిబిడి గ్యాంగ్‌లో చిత్తూరు సబ్‌స్టేషన్ నందు దృఢపరీక్ష నిర్వహించగా, అతను పాస్ అయ్యారని తెలిపారు. 2024 డిసెంబర్ 23న అతనిని విధుల్లోకి తీసుకుంటామని సదరు కాంట్రాక్టర్ చెప్పడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు గణేష్‌ను విధుల్లోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై విద్యుత్ సంస్థలోనే ఉన్నతాధికారులు రెండు దాపాలుగా కాంట్రాక్టర్‌కు నోటీసులు కూడా ఇచ్చారన్నారు. అలాగే ఈ విషయం చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీల దృష్టిలో కూడా ఉందని ఆయన వివరించారు. ఇంతమంది అధికారులు గణేష్ ను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించిన కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. మూడు దశాబ్దాలుగా ఈ కాంట్రాక్ట్ పద్ధతి కొనసాగించడం కారణంగా విద్యుత్ కార్మికుల్లో భయాందోళన కలగడం, అలాగే ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యుత్ కార్మికులను తొలగిస్తారనే ఆందోళనతో, చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా విధుల్లో చేరకుండా, కుటుంబాన్ని పోషించలేక గణేష్ పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకి సుధాకర్ వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తక్షణం సదరు కాంట్రాక్టర్‌ను తొలగించి దళిత కార్మికుడు గణేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు దామోదర్, గణేష్, ఢిల్లీ, యుగంధర్‌లతో పాటు గణేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గంగజాతర చాటింపు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకొచ్చి పూజారులకు అందించారు. దీనితో వడిబాల కార్యక్రమం ముగిసింది. నేటి అర్ధరాత్రి తిరుపతి సరిహద్దు అయిన అవిలాల వద్ద కైకాల వంశస్థులు చాటింపు వేయనున్నారు. చాటింపుతో తిరుపతి గంగ జాతర ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు సాగనుంది. తిరుపతిలో శాంతియుత వాతావరణం కొనసాగాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేద, ధనిక తేడా లేకుండా అందురూ జరుపుకునే జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండి, అమ్మవారి సేవలో క్రియాశీలంగా పాల్గొంటున్నారు.







## గంగ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లు, ఆలయంలో భక్తుల దర్శనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే మార్గంలో ఇబ్బందులు కలగకుండా మార్కింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని మార్గాల్లో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పొంగళ్ళు పెట్టే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. భక్తులకు త్రాగునీరు అందేలా పలు చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సమయంలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని, వృద్ధులు, పిల్లలు పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసే సమయంలో, దర్శనానికి వెళ్ళే మార్గంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, డిఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.లు తులసి కుమార్, రవీంద్ర, ఆలయ ఈ.ఓ. జయకుమార్, డీసీపీ మహాపాత్ర , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతిలు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## విశిష్ట పురస్కారాలు పొందిన పలమనేరు గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయులు

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు ప్రాంతానికి చెందిన గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ కులస్థులు ముగ్గురు రాష్ట్ర సంఘం తరపున విశిష్ట పురస్కారాలు సన్మానాలు పొందారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.ఆర్.కుమార్ తెలిపారు. వివరాల అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం తిరుపతి లో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గాండ్ల కులస్థులలో ఉత్తమ ఉద్యోగ,ఉపాధ్యాయ, కులవృత్తిని చేపడుతున్న వారిని గుర్తించి సన్మానం విశిష్ట పురస్కారాలు అందించామన్నారు. చిత్తూరు జిల్లా తరపున పది మంది ఉండగా పలమనేరు పట్టణ%శీ%, రూరల్ ప్రాంతానికి చెందిన వారున్నారన్నారు.ఇందులో నాగమణి (వైద్యవిభాగం) శ్రీధర్ బాబు (ప్రధానోపాధ్యాయులు - విద్యాశాఖ) రూరల్ మండలం మరిమాకులపల్లెకు చెందిన శరవణ కుమార్ (కులవృత్తి-గానుగ ఆడడం) ఉన్నారన్నారు.వీరికి రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జామి పద్మావతి,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, కోశాధికారి హేమాద్రి, ప్రోగ్రాం కన్వీనర్ గిరి శ్రీనివాస్ తదితరుల చేతులు మీదుగా విశిష్ట సేవా పురస్కారాలు పొందారన్నారు. దీంతో తోటి ఉద్యోగులు ఉపాధ్యాయులు కులవృత్తిదారులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయితీ కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు రాష్ట్రీయ సేవా సంస్థ డాక్టర్, పద్మశ్రీ గ్రహీత, గుత్తా మునిరత్నం గారి నాలుగో వర్ధంతి సందర్భంగా రాస్ కార్వేటినగరం వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్, కేకు ఏర్పాటు చేయడం జరిగింది మరియు ఆయన యొక్క సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. వృద్ధులు అతని ఆత్మ శాంతి కలగాలని కోరుకున్నారు. నేటికీ అనేక మంది పేద ప్రజలు ఆయన సేవా కార్యక్రమం వల్ల లబ్ధి పొందుతున్నారు ఈ కార్యక్రమంలో వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు మార్కెట్ యార్డును తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వేపర్ హీట్ ట్రీట్మెంట్ ద్వారా మామిడికాయల క్లీనింగ్, కూలింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ చేసే విధానాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని అడిగి తెలుసుకొన్నారు. ప్యాక్ హౌస్ విధానం, పనితీరు గురించి, ఏ దేశాలకు ఎగుమతి చేస్తున్న విషయాలను ప్యాక్ హౌస్ ఇంచార్జ్ విద్యాసాగర్ చీఫ్ సెక్రటరీకి తెలియజేయడం జరిగింది. వేపర్ హీట్ ట్రీట్మెంట్ ప్రాసెసింగ్ తర్వాత మామిడికాయలను నెదర్లాండ్, జర్మనీ, యూకే, న్యూజిలాండ్, సౌత్ కొరియా, ఇటలీ, జపాన్, సింగపూర్ తదితర దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కి తెలిపారు. ఒక రోజుకు 10 టన్నులు మామిడి కాయలు ఎగుమతి చేయడం జరుగుతుందని తెలియజేశారు. గత 5,6 సంవత్సరాల లో మామిడికాయలు ఎన్ని ఎగుమతి అయినాయి, ఏ ఏ నిధులతో ప్యాక్ హౌసింగ్ నిర్మాణం చేపట్టడం వంటి వివరాలను ఉద్యాన శాఖ అధికారులని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరమిరెడ్డి జిల్లా నీటి సేద్య అధికారి సతీష్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డిసిహెచ్ ఆనందమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### పోలేరమ్మ.. మన్నించమ్మ...

# సంప్రదాయ విరుద్ధంగా జాతర నిర్వహణ

**కనీస అవగాహన లేని వారికి జాతర కమిటీ బాధ్యతలు**
**ఇద్దరి ఆధిపత్య వ్యవహార శైలితో విశిష్టను కోల్పోతున్న జాతర**
**వీరి కారణంగా గతంలో పలుమార్లు జాతరలో వివాదాలు**
**జాతర లో ముఖ్యపాత్ర పోషించాల్సిన దేవదాయ శాఖ అధికారుల అలసత్వం**
**అంత మా ఇష్టం అంటూ వ్యవహరిస్తున్న ఇద్దరు వ్యక్తుల తీరు పై సర్వత విమర్శలు**
**భక్తులకు అమ్మణ్ణి దర్శనం కోసం కేటాయించే పసుల జరిలోను వారిదే ఆధిపత్యం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతర అంటేనే సంప్రదాయలకు ప్రతీకగా నిలుస్తూ వస్తుంది.. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరకందుకుని ఉన్న శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం గత 50 ఏళ్ళు గా సంప్రదాయ బద్దంగా.. ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ జాతర వేడుకలలో పలు పంచుకునేందుకు నాయుడుపేట పట్టణం, చుట్టుపక్కల గ్రామాల ప్రజల తో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కర్ణాటక, ఇతర ప్రాంతాలలో స్థిర పడిన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు జాతర సమయానికి నాయుడుపేట కు చేరుకొని అమ్మణ్ణి దర్శించుకొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో ఆనందం గా గడుపుతారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన శ్రీ పోలేరమ్మ జాతర ఈ ఏడాది కొంతమంది వ్యక్తుల ఆధిపత్య వ్యవహార శైలి తో సంప్రదాయ బద్దంగా జరగాల్సిన జాతర అందుకు విరుద్ధం గా జరుగుతుందని దీనివల్ల పట్టణం లో సమస్య లు తలేత్త డం తో పాటు జాతర విశిష్ట త కోల్పోయే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు బహిరంగం గానే వాపోతున్నారు. కనీసం జాతర పై అవగాహన లేనివారికి జాతర నిర్వహణ బాధ్యత లు అప్పగించడం.. ముఖ్య పాత్ర పోషించాల్సిన దేవదాయ శాఖ అధికారులు జాతర కు తమకు ఏ సంబంధం లేదన్నాట్లు అలసత్వం ప్రదర్శిశ్టినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయ. జాతర మొదలైనప్పటికీ ఆ చుట్టుపక్కల దేవదాయశాఖ అధికారి కనిపించడం కోసం గమనార్హం. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన హుండీ లెక్కింపు సైతం దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు వచ్చి నప్పటికీ ఈఓ గంటల తరబడి ఆలస్యంగా రావడంతో ఆయన కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో జాతర పీఠ ప్రతిష్ట చేసే క్రమంలో ముందుండి నడిపించాల్సిన ఈఓ తో పాటు, జాతర కమిటీ చైర్మన్ అక్కడ కనిపించక పోవడం గమనార్హం. జాతరను ఘట్టంలో కీలకంగా వ్యవహరించే ఆలయ వినమాల పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులు రెడ్డికి సైతం పీఠం ఏర్పాటు విషయమై కనీస సమాచారం కూడా ఇవ్వకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని ఇప్పటికే పలుమార్లు పెద్దకాపు జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు దేవదాయ శాఖ అధికారులకు సూచనలు చేసి ఉన్న పట్టించుకోకపోవడం కమనార్హం. ఇదిలా ఉండగా జాతర నిర్వహణకు దేవదాయశాఖ ద్వారా మంజూరు చేసిన నిధులతో పాటు కమిటీ నిర్వాహకులు చేసిన అక్రమంగా చేసిన దండకాల నగదును సైతం దుర్వినియోగం చేస్తున్నట్లు బహిరంగంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమ్మణ్ణి పీఠం ఏర్పాటు చేసేందుకు అదే ప్రాంతంలో దండగాలు చేయడంపై భక్తులు మండిపడుతున్నారు.

## పోలేరమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు

**పోలేరమ్మ జాతర నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి సూచనలు జారీ చేసిన డీఎస్పీ చెంచుబాబు**
**- జాతరలో 300మంది పోలీస్ సిబ్బందిచే పటిష్ట బందోబస్తు**
**- అమ్మణి ఊరేగింపుతో పాటు దర్శనం సమయంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతరలో 200మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం పోలేరమ్మ ఆలయం వద్ద డీఎస్పీ శ్రీనివాసరెడ్డి జాతర ఏర్పాట్లను పరిశీలించి పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతరలో 200మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం పోలేరమ్మ ఆలయం వద్ద డీఎస్పీ శ్రీనివాసరెడ్డి జాతర ఏర్పాట్లను పరిశీలించి పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఒక డీఎస్పీ, ముగ్గురు సీఐలు, పదిమంది ఎస్సైలతో పాటు 200మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొనడం జరుగుతుందన్నారు. అమ్మణి ఊరేగింపుతో పాటు దర్శనం సమయంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి, రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం : ఇన్చార్జి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** జిల్లా అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్ అధ్యక్షతన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగుమల ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో చిత్తూరు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన చర్యలు చేపడతామని, ఇందుకు సంబంధించి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ , గాలి భాను ప్రకాష్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, చుడ చైర్మన్ కటారి హేమలత, మేయర్ అముద, మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గారామకృష్ణ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంద్ర ప్రకాష్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నాగేశ్వర రాజు, శ్రీధర్ యాదవ్, ఇందిరమ్మ, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అసంఘటిత కార్మికులు ఈ - శ్రమ బీమా పథకాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి



**వాకాడు, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల కోసం రెండు బీమా పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. అందులో మొదటిది ఈ శ్రమ బీమా పథకం ఈ పథకం దరఖాస్తు చేసుకునేందుకు 16 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వరకు ఆన్లైన్ ద్వారా గాని ఈ శ్రమ పోర్టల్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి అసంఘటిత కార్మికులతో పాటు భవన నిర్మాణ కార్మికులు, పాడి పరిశ్రమ కార్మికులు, వ్యవసాయ కూలీలు గాని మత్స్యకారులు గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకానికి ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నవారు మరణిస్తే 2 లక్షల రూపాయలు బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండో పథకం భవన నిర్మాణ కార్మికుల బీమా పథకం పథకం గురించి కూడా వివరించారు.

## 8న జరిగే "బహిరంగ సభ"ను జయప్రదం చేయండి



**గూడూరు, మేజర్న్యూస్:** తిరుపతిలో ఈనెల 8,9,10 తేదీలలో జరగనున్న సి.పి.ఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో గూడూరు డివిజన్ సి.పి.ఎం నాయకులు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. పై కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, మేధావులు అందరూ పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.పి.ఎం నాయకులు బి.వి.రమణయ్య, పామంజి మణి, బి.చంద్రయ్య, గుర్రం రమణయ్య, సి.ఐ.టి.యు మహిళా కమిటీ సభ్యులు కె ధనమ్మ, బి యశోదమ్మ, ఎస్ సరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సన్మానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తంకు కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. వెదురుకుప్పం మండల ప్రజా పరిషత్ ఇంచార్జ్ అభివృద్ధి అధికారిగా ఎల్ పురుషోత్తం కొనసాగుతుండేవారు. జిల్లా సీఈవో రవికుమార్ నాయుడు ఆదేశాల మేరకు పురుషోత్తమును ఫుల్ ఛార్జ్ ఎంపీడీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది మంగళవారం సన్మానించి అభినందనలు తెలిపారు.



## పోలేరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలో వెలసిన పోలేరమ్మ జాతర మంగళవారం జాతరను పురస్కరించుకొని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ , వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ , ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి సీనియర్ నేత,కొండేటి గంగా ప్రసాద్, తానంకి నానాజీ,మాజీఎంపీనెలవలసుబ్రహ్మణ్యం,తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికిన శాలువాతో సత్కరించారు . అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ,తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డికి కుటుంబ సభ్యులు ఘన నివాళులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అజాత శత్రువు మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘనమైన నివాళులు అర్పించి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. బొజ్జల బృందమ్మ. వచల రిషిత రెడ్డి. బొజ్జల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తెదేపా నాయకుడు, ఎస్ఐసి చైర్మన్ నారాయణ మృతి

**అమరావతి కార్యక్రమానికి వెళ్లి,అనారోగ్యానికి గురై హఠాన్మరణం**





**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు,గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ బద్దిగ నారాయణ (44) సోమవారం రాత్రి హఠాన్మరణం చెందారు.స్థానికుల,బాధితుల కథనం మేరకు అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమానికి చిట్టమూరు మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు నుండి స్థానిక తెదేపా నాయకులతో పాటు నారాయణ ఉల్లాసంగా,ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు.కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణంలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మణిపాల్ ఆసుపత్రిలో చేర్పించి,చికిత్స అందించారు.గత నాలుగు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు,సేవలు నిర్వహించి సోమవారం రాత్రి శస్త్ర చికిత్స నిర్వహించిన అనంతరం మృతి చెందినట్లు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో సంప్రదించి,మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో నారాయణ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడానికి, అవసరమైన ఏర్పాట్లన్నీ చేశారు. నారాయణ ఆరోగ్య పరిస్థితిని కిషోర్ నాయుడు దగ్గరుండి పర్యవేక్షించినా ఫలితం లేకపోయిందని పలువురన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి, కిషోర్ నాయుడు ముఖ్య అనుచరుడుగా కొనసాగిన బద్దిగ నారాయణ మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంత్యక్రియలను దగ్గరుండి నిర్వహించి,స్మశానం వరకు పాడెను మోసిన కిషోర్ నాయుడు కుటుంబా నికి అండగా ఉంటామన్నారు.బద్దిగ నారాయణ హఠాన్మరణంతో గ్రామంలో విషాదఛాయలు అరుముకున్నాయి.తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. మృతికి సంతాపం,కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## బొజ్జల గోపాల కృష్ణారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 3 వ వర్ధంతి సందర్భంగా టిడిపి పట్టణ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా వివిధ శాఖలు మంత్రిగా ఎనలేని సేవ చేసి రాష్ట్రంలో ప్రముఖ వ్యక్తిగా ప్రజల మెప్పు పొందిన ఏకైక నాయకుడని నీతి నిజాయితీకి మారుపేరని కొనియాడారు. మరి వారు ఏ లోకంలో ఉన్న వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ వాయు లింగేశ్వర స్వామిని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము అని తెలియజేశారు.

## రియల్ టైం గవర్నెన్స్ లో నగరపాలక వాహనాల పర్యవేక్షణ

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక పరిధిలో పారిశుద్ధ్య పనుల్లో వినియోగించే నగరపాలక వాహనాలను రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పరివేక్షించనున్నట్లు నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. రియల్ టైం గవర్నెన్స్ లో వాహనాల పర్యవేక్షణ విధానంపై మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా ఇప్పటికే పలు కీలక మార్పులు చేపట్టారు. ప్రతి వార్డు పరిధిలోని వీధిలోకి చెత్త సేకరణ వాహనాలు ఏ సమయానికి వస్తాయని, సంబంధిత ఇంచార్జ్ అధికారి ఎవరు అనే వివరాలతో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయించారు. ఇదే సమయంలో చెత్త సేకరణ వాహనాలు ఏ సమయంలో.. ఏ వీధిలో వెళుతున్నాయి? నిర్దేశించిన మార్గాల్లో వెళ్తున్నాయా, ఏ సమయంలో.. ఏ వాహనం.. ఎక్కడ వెళుతుంది అనే విషయాలను రియల్ టైం గవర్నెన్స్లో పర్యవేక్షించడానికి వీలుగా వాహనాలకు జియో ట్యాగింగ్, జీపీఎస్ ఏర్పాటు చేశారు. జియో ట్యాగింగ్, జీపీఎస్ ద్వారా వాహనాలను నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇదే విషయంపై మంగళవారం చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## కాళీ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వ్యక్తుల అరెస్ట్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం 6 గంటల సమయంలో జీకే రెడ్డి కాలనీ సమీపమున గల కాళీ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది అని శ్రీకాళహస్తి పట్టణం వన్ టౌన్ సిఐడి గోపి ఒక ప్రకటనలో తెలిపారు. వారి పై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.